ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 30.07.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పెహల్గామ్ లో ఉగ్రదాడికి ధీటుగా స్పందిస్తూ భారత్ చేపట్టి, విజయవంతమైన ఆపరేషన్ సిందూర్ పై రాజ్యసభ రెండో రోజు చర్చను చేపట్టింది.
2. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ పథకం 20వ విడత నిధులు ఆగస్టు 2న విడుదల అవుతాయి.
3. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను ఈ ఏడాది ఆగస్టు 13 నుండి మరో ఆరు నెలల పాటు పొడిగించే తీర్మానానికి లోక్‌సభ ఆమోదం తెలిపింది.
4. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా సంయుక్తంగా - సింథటిక్ అపెర్చర్ రాడార్ NISAR ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది.

--------------------

**REV EVE RS - OPERATION SINDOOR**

పెహల్గామ్ లో ఉగ్రదాడికి ధీటుగా స్పందిస్తూ భారత్ చేపట్టి, విజయవంతమైన ఆపరేషన్ సిందూర్ పై రాజ్యసభ రెండో రోజు చర్చను చేపట్టింది. చర్చలో పాల్గొన్న విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేయాలని మధ్యవర్తిత్వం జరిగిందన్న వాదనలను తోసిపుచ్చారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 22 నుండి జూన్ 16 వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎటువంటి ఫోన్ సంభాషణ జరగలేదని అన్నారు. ఏ ప్రపంచ నాయకుడూ ఆపరేషన్ సిందూర్ ను ఆపమని భారత్ ను

అడగలేదని అన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడితో జరిగిన చర్చలో, పాకిస్తాన్ దాడి చేస్తే, భారత్ కూడా దాడి చేయడం ద్వారా ప్రతిస్పందిస్తుందని భారత్ తన వైఖరిని స్పష్టం చేసిందని ఆయన అన్నారు.

**NSD**

---------------------

**PM KISAN**

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ పథకం 20వ విడత నిధులు ఆగస్టు 2న విడుదల అవుతాయి. ఈ కార్యక్రమంపై వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన న్యూఢిల్లీలో ఈరోజు ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహాలను సమీక్షించడానికి, గరిష్ట సంఖ్యలో రైతులకు ప్రయోజనం చేకూరేలా చూసేందుకు ఈ సమావేశం జరిగింది. కాగా ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా గ్రామ స్థాయిలలో రైతులను ఈ కార్యక్రమంతో అనుసంధానించాలని చౌహాన్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. కాగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్త ప్రచారంగా నిర్వహించాలని కూడా మంత్రి పిలుపునిచ్చారు.

**NSD**

---------------------

**REV. PRESIDENT-WB**

పశ్చిమ బెంగాల్, కళ్యాణి నగరంలో 2019లో స్థాపించిన అఖిల భారత వైద్య విజ్ఞానాల సంస్థ AIIMS తన మొదటి స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 48 మంది MBBS గ్రాడ్యుయేట్లు, 9 మంది పోస్ట్-డాక్టోరల్ సర్టిఫికేట్ కోర్సు PDCC స్కాలర్లకు డిగ్రీలు ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ ముర్ము... పేదలకు సేవ చేయాలని చైతన్య మహాప్రభు, దినబంధు మిత్ర, బాఘా జతిన్, డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ వంటి గొప్ప చారిత్రక వ్యక్తులకు ప్రసిద్ధి చెందిన కళ్యాణి నగరం

వారసత్వాన్ని నిలబెట్టాలని గ్రాడ్యుయేట్లను కోరారు. ఆరోగ్య సంరక్షణలో జీవనశైలి ప్రాముఖ్యతను వివరించారు.

**BYTE - DRAUPADI MURMU**

**NSD**

--------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------

## REV. LS-MANIPUR

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను ఈ ఏడాది ఆగస్టు 13 నుండి మరో ఆరు నెలల పాటు పొడిగించే తీర్మానానికి లోక్‌సభ ఆమోదం తెలిపింది. 2025 ఫిబ్రవరి 13న మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలనను పొడిగించడానికి సభ ఆమోదం కోరుతూ హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, గత ఎనిమిది నెలల్లో ఒకే ఒక్క హింసాత్మక సంఘటన జరిగిందని, అందులో ఒకరు ప్రాణాలు కోల్పోయారని నిత్యానంద్ రాయ్ తెలిపారు. అయితే గత నాలుగు నెలల్లో మణిపూర్‌లో ఒక్క హింసాత్మక సంఘటన కూడా జరగలేదని అన్నారు.ముందుగా చర్చను ప్రారంభిస్తూ కాంగ్రెస్‌కు చెందిన ఆంటోనీ రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను ప్రస్తావించారు. మణిపూర్ లో పాలన పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎస్పీకి చెందిన లాల్జీ వర్మ మాట్లాడుతూ... రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. సభ కార్యకలాపాలు ముగిసిన అనంతరం లోక్ సభను రేపటికి వాయిదా వేశారు.

**NSD**

---------------------

**SHEEP – ED**

హైదరాబాద్ లో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఈరోజు  పలు చోట్ల సోదాలు నిర్వహించింది. గత BRS పాలనలో జరిగిన కోట్లాది రూపాయల గొర్రెల పెంపకం పంపిణీ "కుంభకోణం"పై మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా నగరంలో కొన్ని ప్రదేశాలను గుర్తించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. BRS మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ OSD అయిన జి కళ్యాణ్ తో పాటు ఈ కుంభకోణంలో లబ్ధిదారులు, మధ్యవర్తులకు సంబంధించిన ఎనిమిది చోట్ల మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) కింద సోదాలు చేస్తున్నట్లు అదికారులు తెలిపారు.

**DESK**

--------------------

**IMD-WEATHER**

ఈరోజు దేశంలో అనేక ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలియజేసింది. తూర్పు రాజస్థాన్, బీహార్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ ఉత్తర్ ప్రదేశ్ లో అక్కడక్కడ ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి.  Madhya Pradesh లో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల సాధారణ జనజీవనం అస్తవ్యస్తమైంది. Bhopal, Raisen Guna జిల్లాల్లో పరిస్తితి తీవ్రంగా ఉండడంతో సైన్యం రంగంలోకి దిగింది.   Uttar Pradeshలో రాజధాని లక్నోతో సహా తూర్పు, పశ్చిమ రాష్ట్రాల్లో అనేక జిల్లాల్లో గడిచిన 24 గంటల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి.

**NSD**

---------------------

**WEATHER**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే 48 గంటల్లో అన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షం గానీ, ఉరుములతో కూడిన జల్లులు గానీ పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది.

బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని తెలియజేసింది. రాష్ట్రంలో రుతుపవనాలు బలహీనంగా ఉన్నాయి. గత 24 గంటల్లో తెలంగాణలో కొన్ని చోట్ల వర్షం కురిసింది.

**PN**

---------------------

**NASA-ISRO's NISAR**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా సంయుక్తంగా - సింథటిక్ అపెర్చర్ రాడార్ NISAR ఉపగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి GSLV-F16 రాకెట్ ద్వారా ఈ సాయంత్రం 5 గంటల 40 నిమిషాలకు విజయవంతంగా ప్రయోగించింది. NISAR ఉపగ్రహం భూ ఉపరితలంపై ఎటువంటి వాతావరణ పరిస్థితులైన నిరంతరం అధ్యయనం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రతి 12 రోజులకోసారి భూగోళాన్ని స్కాన్ చేసి భూ ఉపరితలంపై వాతావరణ పరిస్థితుల వివరణాత్మక చిత్రాలను అందిస్తుంది.

**NSD**

---------------------

**J&K FORCES - TERRORISTS KILLED**

జమ్మూ కాశ్మీర్లోని పూంచ్ సెక్టార్లో వాస్తవాధీన రేఖ గుండా మనదేశంలోకి చొరబడేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు ఉగ్రవాదులను భద్రత దళాలు ఈరోజు హతమార్చాయి. ఏప్రిల్ 22వ తేదీ నాడు జరిగిన పహల్ గాం దాడితో ప్రమేయం ఉన్న ముగ్గురు ఉగ్రవాదులను ఆపరేషన్ మహాదేవ్ లో భాగంగా హతమార్చిన అనంతరం సరిహద్దు జిల్లా అయిన పూంచ్ లో ఈరోజు ఈ ఎన్కౌంటర్ జరిగిందని ఆకాశవాణి జమ్ము విలేకరి తెలియచేస్తున్నారు.

**NSD**

---------------------

**MEA-SYRIA AID**

సిరియా ప్రజలకు మన దేశం మానవతా సహాయ సామగ్రిని తరలించింది. కాన్సర్, రక్తపోటు మొదలైన సమస్యల చికిత్సకి ఉపయోగించే అత్యవసర ఔషధాలతో సహా అయిదు మెట్రిక్ టన్నుల సహాయ సామగ్రి పంపినట్లు విదేశాంగ ప్రతినిధి రందీర్ జైస్వాల్ సోషల్ మీడియా లో తెలియచేశారు.

**NSD**

---------------------

**IMF – INDIA**:

2025-26 సంవత్సరాల్లో భారత్ లో 6.4% మేరకు వృద్ధి రేటు పెరుగుదల ఉంటుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి IMF అంచనా వేసింది. అంతకుముందు ఏప్రిల్ లో ప్రపంచ ఆర్థిక అంచనా నివేదికలో 2025 లో 6.2% మేరకు, 2026 లో 6.3% మేరకు భారత్ వృద్ధిరేటు సాధిస్తుందని వేసిన అంచనాను ఐఎంఎఫ్ సవరించింది.

**NSD**

---------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-----------------------

**SHIVRAJ- PM KISAN 20TH INSTALLMENT**

The 20th installment of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-Kisan) scheme will be released on 2nd August. In this regard, a high-level meeting was held today in New Delhi, under the chairmanship of Agriculture and Farmers' Welfare Minister, Shivraj Singh Chouhan. The meeting reviewed the preparations for the event and to ensure that the benefit reaches the maximum number of farmers. The event will be led by Prime Minister Narendra Modi in Varanasi, Uttar Pradesh.

In the meeting, Mr. Chouhan instructed officials to connect farmers at

national, state, district, and village levels with the programme, and called for organising the event as a nationwide campaign. He also urged farmers across the country to participate in the event.

The Minister highlighted that under the leadership of Prime Minister Modi, Six thousand rupees is being transferred to farmers in three instalments under the scheme, with each instalment issued every four months. Our correspondent reports that Directors, Vice Chancellors, and heads of 731 Krishi Vigyan Kendras across the country, the Indian Council of Agricultural Research (ICAR), and agricultural universities virtually attended the meeting.

**REV EVE RS - OPERATION SINDOOR**

The Rajya Sabha has resumed discussion on India's strong, successful and decisive Operation Sindoor in response to the terrorist attack in Pahalgam. Participating in the discussion, External Affairs Minister Dr S Jaishankar refuted mediation claims to stop Operation Sindoor saying that no phone call was made between Prime Minister Narendra Modi and US President Donald Trump from 22nd April to 16th June of this year. He said, no world leader asked India to stop its operation. He said, during the talk with the Vice President of America, India made its stand clear that if Pakistan attacks, India will respond by launching a big attack.

Highlighting the success of Operation Sindoor, the Minister said, biggest terrorist centres in Pakistan like Bahawalpur and Muridke suffered a heavy damage. He said, destruction of Pakistani airfields and videos of funeral of terrorists in Pakistan speak about the success of Operation Sindoor. He lauded the performance and capabilities of the armed forces which made the country proud. He said, the intention behind the Pahalgam terror attack is to destroy the economy of Jammu and Kashmir which returned to normalcy and prosperity after the abrogation of article 370.

**REV. LS-MANIPUR**

The Lok Sabha has given its approval to the statutory resolution regarding the extension of President rule in Manipur for a further period of six month with effect from 13th August 2025. Minister of State for Home Affairs Nityanand Rai moved the resolution seeking approval of the House for the extension of President rule which was imposed in Manipur on 13th of

February 2025. Replying to a discussion on the Resolution, Mr Nityanand Rai said that in the last eight months, only one incident of violence took place in which one person lost his life. He said, however, in the last four months not a single case of violence has been reported in Manipur.

Earlier, initiating the discussion, Anto Antony of Congress raised the issue of law and order situation in the State alleging that there is a complete collapse of governance. Lalji Verma of SP accused the Centre of failing in restoring normalcy in the State after imposing President rule. **After completing the business, the lower house was adjourned for the day.**

**ISRO-NISAR**

The NASA-ISRO Synthetic Aperture Radar (NISAR) satellite was successfully launched this evening. Indian Space Research Organization, ISRO, in social media platform 'X' said that the launch took place from the Satish Dhawan Space Centre in Sriharikota in Andhra Pradesh aboard GSLV-F16 rocket.

NISAR is a joint mission between NASA and ISRO aimed at studying Earth's land and ice surfaces. It is an L and S-band, global, microwave imaging mission, with capability to acquire fully polarimetric and interferometric data. The unique dual-band Synthetic Aperture Radar of NISAR provides high resolution and large swath imagery. NISAR will image the global land and ice-covered surfaces, including islands, sea-ice and selected oceans every 12 days.

**REV. PRESIDENT-WB**

The All India Institute of Medical Sciences (AIIMS), Kalyani, held its first convocation ceremony today, marking a major milestone since its establishment in 2019. President Droupadi Murmu attended the event as Chief Guest and conferred degrees on 48 MBBS graduates and 9 Post-Doctoral Certificate Course (PDCC) scholars.

Speaking on the occasion, the President urged graduates to serve the poor and underprivileged and uphold the legacy of Kalyani, a city known for its great historical figures like Chaitanya Mahaprabhu, Dinabandhu Mitra, Bagha Jatin, and Dr. Bidhan Chandra Roy. She emphasized the importance of

lifestyle guidance in healthcare and highlighted India's progress in immunization.

**SHEEP –ED**

The Enforcement Directorate today conducted searches at multiple locations in Hyderabad as part of a money laundering investigation into a sheep rearing and distribution "scam" worth crores of rupees that allegedly took place during the previous BRS regime, official sources said. At least eight locations in the city related to the beneficiaries and alleged middlemen involved in the scam apart from that of G Kalyan, OSD to former BRS minister Talasani Srinivasa Yadav, are being searched under the Prevention of Money Laundering Act (PMLA), they said. DESK